# యువ సమ్మేళనానికి బీఆర్ఎస్ శ్రేణులు



తిమ్మాజిపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తిమ్మాజిపేట, నవంబర్ 1 : జిల్లా కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళనంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి మద్ద తుగా నినాదాలు చేశారు. రానున్న ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో బైక్‌ర్యాలీలు నిర్వహించి బీఆర్ఎస్ శ్రేణులు, అనంతరం నాగర్‌కర్నూలుకు తరలివెళ్లారు.



బిజినేపల్లి నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ యువత



తాడూరు నుంచి సమ్మేళనానికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

**తాడూరు నుంచి..**

తాడూరు, నవంబర్ 1 : జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మర్రన్న ఆత్మీయ యువ సమ్మేళనానికి మండలం నుంచి యువకులు భారీఎత్తున సమ్మేళనంలో పాల్గొనేందుకు బైక్‌లతో ర్యాలీగా తరలివెళ్లారు. ప్రతిగ్రామం నుంచి స్వచ్ఛందంగా సమ్మేళనంలో పాల్గొనేందుకు వెళ్లారు. ప్రతి గ్రామంలో వందల సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఆయా గ్రామాల నుంచి వేల సంఖ్యలో యువకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యారరమేశ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**బిజినేపల్లి నుంచి..**

బిజినేపల్లి, నవంబర్ 1 : మండలంలోని ఆయా గ్రామాలు, తండాల యువత బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ యువ సమ్మేళనానికి తరలి వెళ్లారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మర్రన్న ఆత్మీయ యువ సమ్మేళనం కార్యక్రమానికి పెద్దఎత్తున యువకులు బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల దిశా నిర్దేశం అంశంపై జరిగిన ఈ సభకు వెళ్లారు

## తెలకపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

తెలకపల్లి, నవంబర్ 1 : మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. అంతేకాకుండా మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలను కరపత్రాల ద్వారా తెలియజేశారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వంటవర్కర్లకు దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, నవంబర్ 1 : జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో వంటవర్కర్లను నియమించేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుంకన్న బుధవారం ప్రకటనలో తెలిపారు. ఒక హెడ్‌కుక్, ఒక హెల్పర్ అవసరం ఉందని, అర్హులైన వారు దరఖాస్తుల చేసుకోవాలన్నారు. నెలకు రూ.12వేలు, రూ.10వేలు జీతం ఇస్తామన్నారు. పూర్తి వివరాలకు 7995057971, 6302385477 నెంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి : డీఈవో

నాగర్‌కర్నూల్, నవంబర్ 1 : జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి నేషనల్ మిన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) అర్హత పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేయించాలని ఆయా పాఠశాలల హెచ్ఎంలకు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ నెలా 7వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత వివరాలకు http//bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. ఆన్‌లైన్‌లో ఫారాలను సంబంధిత ధృవపత్రాలను జతచేసి ఈనెల 10వ తేదీలోగా డీఈవో కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

**JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING**
Dharmapur, Mahabubnagar (ICET Code : JPNE) Web : www.jpnce.ac.in
**TSICET - 2023 - MBA & MCA SPOT ADMISSIONS ON 04-11-2023** will be conducted for the left over vacancies as per the guidelines of Convenor, TSICET - 2023 (Admns). Tuition Fee for MBA Rs.45,000/- and for MCA Rs. 27,000/- plus Admn & Univ. Fee Rs.5,500/-
**For further details Contact :8886680025/12**
Date:01-11-2023 **PRINCIPAL**

**VIVEKANANDA COLLEGE OF COMPUTER SCIENCES (VKSD)**
Approved by AICTE, Recognized by Govt. of T.S. Affiliated to Palamuru University
Shadnagar, Ranga Reddy (Dist) PIN: 509216.
Tel: 9866958815, 9866957188. Email : vksd.pu@gmail.com
**NOTIFICATION FOR ADMSSIONS INTO MBA SPOT ADMISSION AND CATEGORY " B " SEATS 2023-24**
Applications are available in the college office on all working days **from 9.00 AM to 5.00 PM** the last date for the submission of filled application is **04-11-2023** along with Original certificates **Tution fee is RS.30,000/-**
**Sd/- PRINCIPAL**

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

తాడూరు, నవంబర్ 1 : మండలంలోని గుంతకోడూరు గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్ బుధవారం లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, బొందయ్య, కేశవులు తదితరులు ఉన్నారు.

**తిమ్మాజీపేటలో..**

తిమ్మాజిపేట, నవంబర్ 1 : మండలంలోని మారేపల్లిలో పర్వతాలు అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పార్టీ శ్రేణుల ద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్ కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట స్వామి, శ్రీరాం, రాజేందర్‌రెడ్డి, పరందాములు గౌడ్ పాల్గొన్నారు.

## డీఈవోకు కృతజ్ఞతలు

నాగర్‌కర్నూల్, నవంబర్ 1 : డీఈవో గోవిందరాజులుకు పీహెచ్‌డీ అవార్డు సందర్భంగా బీటీపీ జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బీటీపీ అధ్యక్షుడు నిరంజన్, ప్రధానకార్యదర్శి సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి జానయ్య, ఉపాధ్యక్షుడు అర్జున్, ఆంజనేయులు, డీఎస్‌వో కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రావు, వెంకటేశ్వరశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

**- జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్, నవంబర్ 1 : సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో 3 నియోజకవర్గాల నుంచి వచ్చే ఈవీఎంల సేకరణ కేంద్రం తోపాటు కౌంటింగ్ కేంద్రానికి అవసరమైన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం నెల్లి కొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎన్నికల కౌంటింగ్, ఈవీఎంల సేకరణ కేంద్రాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ సీతారామారావు, ఆర్డీవో వెంకటరెడ్డి, తాసీల్దార్లు శ్రీనివాస్, డీపీఆర్‌వో సీతారాం, కమిషనర్ జయంత్ కుమార్‌రెడ్డి, ఈఈ శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌కు జర్నలిస్టుల దరఖాస్తులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 1 : ఎన్నికల నేపథ్యంలో మీడియా మిత్రులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పౌరసంబంధాల అధికారి సీతారాం ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ కమిషన్ నుంచి పాస్ పొంది ఓటు వేయలేని పరిస్థితిలో ఉన్న వారు మాత్రమే ఫారం 12డిని పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో తీసుకోవాలన్నారు. ఫారాన్ని నవంబర్ 5వ తేదీ సాయంత్రంలోగా ఇవ్వాలన్నారు.

## మల్కాపూర్‌వాసికి ఆంగ్లసాహిత్యంలో డాక్టరేట్



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న కృష్ణయ్య

నాగర్‌కర్నూల్, నవంబర్ 1 : జిల్లాలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కృష్ణయ్యకు ఆంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ లభించింది. కృష్ణయ్య ప్రాథమిక విద్యాభ్యాసం మల్కాపూర్, గగ్గలపల్లి, తాడూరులో చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆంగ్ల సాహిత్యంలో పీహెచ్‌డీ సాధించారు. ఎన్‌కౌంటర్స్-ఏ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ దయాస్పొరిక్ ఇండియన్ వుమెన్స్ ఫిక్షర్ అంశంపై కృష్ణయ్య తన పరిశోధనను పూర్తి చేశారు. ఓయూ 83వ కాన్వకేషన్‌కు రాష్ట్ర గవర్నర్, అమెరికా చెందిన అడోబ్ సీఈవో ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా పట్టాను అందుకున్నారు.

**శ్రీధర్‌శర్మకు డాక్టరేట్**

నాగర్‌కర్నూల్, నవంబర్ 1 : శ్రీధర్ శర్మ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన 83వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సుందరరాజన్, అడోబ్ సీఈవో డాక్టర్ శంకర్ నారాయణ్(అమెరికా) చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బిజినేపల్లి మండలం కేత్రిబండ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ శర్మ ఉస్మానియా యూనివర్సిటీ జంతుశాస్త్ర విభాగంలో హిమటాలజీ, ఇమ్యునాలజీ అంశాలలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందినందుకు కె.జంగయ్య చావరవి అభినందించారు.



డాక్టరేట్ అందుకుంటున్న ఉపాధ్యాయుడు శ్రీధర్‌శర్మ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**BUSINESS OFFER**
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**
★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794